రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

మార్చి 7, 2014

# క్రికెట్టులో జాతీయతా భావం

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

అది 1999వ సంవత్సరం కార్గిల్ యుద్ధం జరుగుతున్నప్పటి సమయం. ఇంగ్లండులో క్రికెట్ వరల్డ్ కప్ జరుతున్నది. నేను నా కుటుంబముతో కలిసి వేసవి శెలవులు గడపడానికి నేను అక్కడ ఉండటము జరిగినది. క్రికెట్ మ్యాచ్ లు వీక్షించుట కొరకు ఒక స్టేడియం నుంచి మరొక స్టేడియం వెళ్ళవలసి వచ్చేది. సెమి ఫైనల్ కు ముందే భారత్ పోటీనుండి వైతొలిగినది.

మాంచెస్టర్ లోవున్న ఓల్డ్ ట్రాఫ్ఫోర్డ్ లో ఇండియా-పాకిస్తాన్ లమధ్య ముఖ్యమైన మ్యాచ్ జరిగినది. కార్గిల్ పై వైరం వున్న సమయము కాబట్టి ఈ మ్యాచ్ విశిష్టత సంచరించు కున్నది. స్టేడియం అంతా ఆందోళనతో నిండి వున్నది. ప్రేక్షకులంతా భారత్ యొక్క మూడు రంగుల దుస్తుల్లోకానీ, పాకిస్తానీ టి షర్టులలో కానీ వున్నారు. కొంత మంది ప్రవాస భారతీయులు నన్ను గుర్తుపట్టి భారత్ జట్టు గెలుపుకు ఉన్న అవకాశాలు గురించి ఆసక్తి కరమైన సంభాషణలోకి దించారు. చాల మంది నాతో వారికీ బ్రిటిష్ పాస్ పోర్టులు కలిగిన మరియు బ్రిటిష్ పౌరులమని చెప్పారు. వారిలో చాలా మంది గుజరాతీయులు వారి కుటుంభాలు యుగాండా మరియు కెన్యా నుండి వలసి వచ్చినవారే. మీరు ఎవరిని ఉత్సాహ పరుస్తారని అడిగాను. ఇండియాకే అని ఏక ఖంఠముతో చెప్పారు. కాని ఇంగ్లడ్, మరో దేశముతో కూడా ఆడితే తప్పకుండా మేము ఇంగ్లాండ్ తరపునే ఉంటామని చెప్పారు. నేను ఎప్పుడు ఇండియానే ఉత్తేజపరుస్తుంటాను, కానీ ఇంగ్లాండ్ మరియు భారత్ మధ్య మ్యాచ్ ఆడేటప్పుడు తను గెలిచే జట్టు పక్కనే వుంటాను అని స్వరాజ్ పాల్ మాటలు నాకు గుర్తుకొచ్చాయి.

నేను ఈ పైన వివరాలను ఎందుకు చెప్పానంటే క్రీడా రంగం లేక క్రికెట్టుకు సంబంధించిన జాతీయతత్వం కూడా అతని జాతీయతలో ఇమిడి ఉంటుంది. ఒక క్రిడాభిమానిగా ఒక్క గొప్ప క్రీడాకారున్ని అతను ఏ

దేశస్తుదయినా వారిని అభిమానించ వచ్చు. కొంత మంది క్రిడాకారులను చూడడం కనులకు విందు చేస్తుంది. కాని అంతర్జాతీయ క్రికెట్లో దేశాభిమానము నిన్ను నీ జాతీయ జట్టు వైపే లాగుతుంది. నేను వరల్డ్ కప్ సోకర్ లో అభిమానులు వారి జట్టును ఉత్సాహపరచడము కోసము వారి జట్టుతో పాటు ప్రపంచం అంతటా తిరుగడం నేను చూసాను.

ఇండియా-పాకిస్తాన్ క్రికెట్ సందర్భములో క్రికెటర్ ఏ దేశస్థుడు అయినా వారి క్రీడ గుణాలను అభిమానించడములో ఎట్టువంటి తప్పూ లేదు. కాని కొంత మంది వ్యక్తులు ఒక పద్ధతి ప్రకారం పాకిస్తాన్ యొక్క విజయాన్ని జరుపుకునేటప్పుడు వారు అమాయకముగా పాకిస్తాను బృందంయెక్క పటిమను ప్రశంసిస్తున్నట్టుగా పరిగణించలేము. దానిలో ఒక రాజకీయ పరమైన విషయం మిళితమైనట్టు మనము గుర్తించ వచ్చు. ఆ యువకులపై నేరారోపణ చేయవచ్చా లేక చేయకూడదా, ఒక వేల చేస్తే ఏ సెక్షన్ కింద అనేది కాదు ఇక్కడి సమస్య. ఈ రకముగా వారు కావాలని ఎటువంటి రాజకీయ సందేశం ఇవ్వదలిచారు అన్నదే సమస్య.

ఇటువంటి ప్రవర్తన చాల మంది ప్రజల ఆలోచనలలో ఒక అనుమానానికి తావు ఇస్తున్నది. అవి ఒక మానసిక అడ్డంకిని సృష్టిస్తుంది, దాని వలన ఆ వ్యక్తులు వారిపైనే అనుమానాలను రేకేట్టిస్తారు. వీటి వల్ల వారి వర్గంకు చెందిన మంచి స్వభావంగల లక్షలాది మంది వ్యక్తులకు, వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేయనప్పటికీ, ఎంత హాని కలిగిస్తున్నారో వారికి అర్థముకావతములేదు. దీనివలన ఒక వర్గం వారిని వేరేవారిగా చూస్తున్నారు అనే వాదన నన్ను ఒప్పించలేక పోతున్నది. మరో విధంగా చూస్తే వారిని ఈ దేశము యొక్క జనజీవన శ్రవంతి నుంచే వేరు చేసినట్టు అవుతున్నది. తెలివిగల వారు అందరూ, ఇంకా ప్రత్యేకముగా ఆ వర్గంలో ఉన్న సభ్యులు ఇట్టువంటి తప్పుదారి పట్టిన యువకులవలన వారికి, వారి వర్గానికి, మన దేశానికి హాని కలుగుతున్నది, అని వారికి తెలియజెప్పాలి. ఇది ఎప్పుడైనా ఇరువైపులూ ఓడిపోయే ఆటే.

✲✲✲✲✲